కుశలమా... నీకు కుశలమేనా.. మనసు నిలుపుకోలేక, మరీ మరీ అడిగాను అంతే, అంతే, అంతే...

కుశలమా... నీకు కుశలమేనా.. ఇన్నినాళ్ళు వదలలేక, ఏదో ఏదో వ్రాశాను అంతే, అంతే, అంతే.. కుశలమా.

చిన్న తల్లి ఏమంది ? / నాన్న ముద్దు కావాలంది !

పాలు గారు చెక్కిలి పైన పాపాయికి ఒకటీ, తేనెలూరు పెదవుల పైన దేవిగారికొకటీ...

ఒకటేనా.. ఒకటేనా...

హహ.. ఎన్నైనా.. హోయ్ ఎన్నెన్నో...

మనసు నిలుపుకోలేక మరీ మరీ అడిగాను అంతే, అంతే, అంతే...

కుశలమా... హోయ్....

పెరటిలోని పూల పానుపు ?

త్వర త్వరగా రమ్మంది !

పొగడ నీడ పొదరిల్లో ?

దిగులు దిగులుగా ఉంది ! ఎన్ని కబురులంపేనో.. ఎన్ని కమ్మలంపేనో.. పూలగాలి రెక్కల పైన..

నీలి మబ్బు పాయల పైన.. అందేనా.. ఒకటైనా..

అందెనులే... తొందర తెలిసెనులే...

ఇన్ని నాళ్ళు వదలలేక... ఏదో ఏదో వ్రాశను అంతే, అంతే, అంతే...

కుశలమా... నీకు కుశలమేనా... మనసు నిలుపుకోలేక మరీ మరీ అడిగాను.. అంతే, అంతే, అంతే....

కుశలమా.....

www.telugulyrics.org